లేబర్ సెల్ నాయకుల కృషి అభినందనీయం

కరపత్రాల ద్వారా అవగాహన కార్యక్రమంలో సంజీవరెడ్డి తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ) : కార్మికుల, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం కరపత్రాల ద్వారా ప్రయోజనం చేస్తున్న టీపీసీసీ లేబర్ సెల్ నాయకుల కృషి అభినందనీయమని డా.గోంగోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం కరపత్రాల ద్వారా అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అన్ని జిల్లాలో నియోజకవర్గాల వారిగా కరపత్రా ల ద్వారా సభల ద్వారా, తెలంగాణ భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులు, అన్ని వాణిజ్య సంస్థల్లో, పరిశ్రమలలో పనిచేసే అర్హులైన కార్మికుల సంక్షేమం కోసం కార్మిక మండలి ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, బీమా పథకాలు, సామాజిక భద్రత కోసం, కార్మికుల హక్కుల కోసం, తదితర ప్రయోజనాలు కార్మి కులు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీ యమన్నారు. కూటమిగా ఏర్పడి బృందాలుగా కలిసి ప్రచారం చేస్తే మనం అద్భుతమై న విజయం సాధిస్తామని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సత్యజీత్, కుమార్ జైమంగల్, ప్రకాష్‌గౌడ్, సప్పిడి భాస్కర్, లక్ష్మినారాయణ, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

నిరసనలు చేస్తే అరెస్టు

అరెస్టు అయిన సీనియర్ నాయకులు హనుమంత్‌రావు తదితరులు, శివకుమార్

బాలానగర్, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ) : పార్లమెంట్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బిఆర్.అంబేద్కర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ట్యాంక్ బండ్ అంబేద్కర్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి.హనుమంత్ రావు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీసెల్ పత్తికుమార్, వైస్‌చైర్మన్ మదన్‌మోహన్, చైర్మన్ టీపీసీసీ కార్యదర్శి జావేద్‌అలీ, కూకట్‌పల్లి ఏ బ్లాక్ ఎస్సీసెల్ వైస్‌చైర్మన్ జల్లా శివకుమార్, చంద్రశేఖర్‌లను అరెస్టు చేసి ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

పాస్టర్లకు క్రిస్మస్ కానుక

పాస్టర్లకు కానుకలను అందజేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ) : క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పాస్టర్లకు క్రిస్మక్ కానుకలను అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ లోక రక్షకుడు, కరుణామయుడు ఏసుక్రీస్తు పుట్టిన పవిత్రమైన రోజున జరుపుకునే క్రిస్మస్ పండుగ అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని ప్రజలందరూ కులమతాలకతీతంగా అన్ని పండుగలు కలిసి మెలిసి చేసుకోవడం అభినందించదగ్గ విషయమన్నారు. డివిజన్‌లో ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులు అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, పోశెట్టిగౌడ్, గుడ్ల శ్రీనివాస్, మోజెస్, పాస్టర్స్ ఇస్రాయిల్, రాజు, సురేష్, సత్యరాజు, గోపి, శ్యాముల్, నాగభూషణం, సుమన్, జాషువ తదితరులు పాల్గొన్నారు.

భాగ్యనగరిలో సెమీ క్రిస్మస్ వేడుకలు

- ప్రేమ విందులో పాల్గొన్న భక్తులు

సెమీ క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న ప్రముఖులు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ) : క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ప్రధాన ఆలయాలు, చర్చ్‌ల్లో గ్రాండ్ క్రిస్మస్, మెగా క్రిస్మస్, సెమీ క్రిస్మస్ పేరుతో నిర్వహిస్తున్న వేడుకలు చిన్నా పెద్ద అందరినీ అలరిస్తున్నాయి. ఈ క్రమంలో కూకట్‌పల్లి భాగ్యనగర్ సెంట్రల్ చర్చ్‌లో పది రోజుల పాటు క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నారు. బీసీసీ ఫెస్ట్-2024 పేరుతో జరుగుతున్న ఉత్సవాల్లో ప్రముఖ దైవజనులు రెవరెండ్ జి.డేవిడ్ ప్రశాంత్ పాల్గొని పండుగ సందేశాన్ని అందించారు. బీసీసీ మినిస్ట్రీస్ అధ్యక్షులు, సీనియర్ సంఘ కాపరి డా.విప్పర్తి అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. కాగా ఆత్మీయ తల్లి నిర్మల సామ్‌బాబు, జాలీసామ్, జిన్నీసామ్ వేడుకల సమన్వయ పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహించారు . బీసీసీ స్వయర్ బృంద ం సభ్యులు జ్యోతిరావు, పాలీన ఎడిత్, మేరీ కంభం , షాలిని, మౌనిక, నిఖిత తదిత రులు ఆలపించిన ఆ పాత మధురాలు భక్తుల ను అలరించాయి. స్థానిక దైవ జనులు పాస్టర్ నందా, ఇజ్రాయేల్, జాకబ్ రాజుతో పాటు హైదరాబాద్ బాపిస్టు చర్చ్ పాస్టర్ సాల్మన్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇంకా సంఘ పెద్దలు సతీష్, శ్యామ్, రత్న మయ్య, సతీష్, బీసీసీ మహిళా సమాజం సభ్యులు లక్ష్మి బెనర్జీ, వసుంధర, రత్నకుమారి, రోజారాణి, మంజుల, బిందు, అమ్మా జమ్మ, విజయ, తబిత తదితరులు పాల్గొన్నారు. చివరగా ప్రముఖులకు ఆత్మీయ సత్కారంతో పాటు ఏర్పాటు చేసిన ప్రేమ విందులో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీలో కార్పొరేటర్ శోభనాద్రి జయంతి

శోభనాద్రి జయంతిలో టీడీపీ నాయకులు దీపక్ తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ) : కేపీహెచ్‌బీకాలనీ మొట్టమొదటి జీహెచ్ఎమ్‌సీ కార్పొరేటర్, తెలుగుదేశం పార్టీ నాయకులు దండమూడి శోభనాద్రి జయంతి సందర్భంగా జేఎన్‌టీయూ ఎన్‌టీఆర్ సర్కిల్ వద్ద గురువారం అట్లూరి దీపక్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. అలాగే పండ్లు పంపిణీ చేశారు. చందర్‌రావు, వేములపల్లి రాజా, సాయిబాబుచౌదరి, ఆర్‌కె.చౌదరి, గోపికృష్ణ శ్రీను, పవన్, మదన్‌మోహన్, గౌతంరెడ్డి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసే ప్రతిఒక్కరికీ గుర్తింపు

శేరి సతీష్‌రెడ్డిని కలిసిన సల్మాన్, ముస్తఫా తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ) : పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు తప్పక ఉంటుందని కూకట్‌పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్‌రెడ్డి అన్నారు. బాలానగర్ మండలంలో, జిల్లాలో పోటీ చేసి జిల్లా జనరల్ సెక్రటరీ గా గెలిచిన సల్మాన్, బాలానగర్ మండల వైస్ ప్రెసిడెంట్‌గా గెలిచిన ముస్తఫా, యూసుఫ్ పాషా సేవాదళ్ అలీఖాన్, వారి మిత్రబృందం సతీష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సతీష్‌రెడ్డి గెలిచిన వారికి శుభాకాంక్షలు తెలియచేసి భవిష్యత్తులో మరిన్ని పదవులను అదిరోహిస్తారని చెప్పారు.

GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నిర్వహణ పనులు

ఎన్‌ఐటి నెం. 29/ఇఇ-7(4ఎ)/సిఆర్‌జి/జిహెచ్‌ఎంసి/2024-25
పనిపేరు: క్రమ సంఖ్య 1 నుండి 5. అంచనా విలువ (రూ.లక్షలలో): రూ.24.56 లక్షలు. బిడ్డు స్వీకరించుటకు ప్రారంభ తేది / చివరి తేది & సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 20.12.2024న మ.02.00 గం.లకు. బిడ్డు స్వీకరించుటకు చివరి తేదీ: 24.12.2024న మ.02.15 గం.లు. అధికారి పేరు & చిరునామా, సెల్ నెం.: ఇఇ (ఎఫ్ఎస్), సంతోషనగర్ సర్కిల్-7, చార్మినార్ జోన్, మస్కటి గ్రౌండ్, ధరాబ్ జంగ్ కాలనీ, సంతోషినగర్, హైదరాబాద్, ఫోన్ నెం.7673951166. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangana.gov.in వద్ద చూడగలరు.

సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, సంతోషనగర్ సర్కిల్-7, చార్మినార్ జోన్,
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ.

DIPR Ro No.8109-PP/CL/Advt/1/2024-25, Dt. 19.12.2024

Repco Home Finance

రెప్కో హోం ఫైనాన్స్ లిమిటెడ్
హైదరాబాద్ శాఖ: నెం.102, ఎంహెచ్ఆర్ హౌస్,
నెం.7-1-621/274, సంజీవరెడ్డి నగర్, తెలంగాణ-500038

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌నకు తనఖా ఉంచిన స్థిరాస్తుల యొక్క అమ్మకం

రుణగ్రహీత: శ్రీ సికందర్ మహ్మద్ తండ్రి మహ్మద్ హమీద్, సహ రుణగ్రహీత శ్రీమతి అఫ్రీన్ సికిందర్ భర్త సికిందర్ మహ్మద్ మరియు గ్యారంటార్: శ్రీ పీకాంబర్ బాబు తండ్రి రంగయ్య లు దిగువ షెడ్యూలులో మరింత పూర్తిగా వివరించిన స్థిరాస్తి తనఖా ఉంచుటపై రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, హైదరాబాద్ శాఖ నుండి డబ్బు రుణంగా పొందారు. రుణగ్రహీత లోన్ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందువలన, కంపెనీ వారు 24.02.2024న SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ నోటీసు జారీ చేసి సదరు నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోపు రుణ ఖాతా నెం. 1381870002092 ప్రకారం నోటీసులో పేర్కొన్న మొత్తం 22.02.2024 నాటికి రూ.43,17,733/- తోపాటు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.
రుణగ్రహీత, సహ రుణగ్రహీతలు సదరు డిమాండ్ నోటీసులో కోరిన ప్రకారం కంపెనికి బాకీ మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనందున, కంపెనీ వారు 24.07.2024న చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద దిగువ షెడ్యూలులో మరింత పూర్తిగా వివరించిన హామీగల ఆస్తిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.
రుణగ్రహీతలు బాకీలను పూర్తిగా చెల్లించడంలో విఫలమైనందున, హామీగల రుణదాత, రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు కంపెనికి బాకీ ఉన్న రుణాలు రాబట్టుట కొరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 & 9 తో చదవబడే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద "ఉన్నది ఉన్నట్లుగానే సరకు" మరియు "ఏది ఉంటే అలాగే సరకు" న దిగువ పేర్కొనబడిన హామీగల ఆస్తి విక్రయించుటకు నిర్ణయించారు. రుణ ఖాతా నెం. 1381870002092 ప్రకారం రుణగ్రహీత యొక్క లోన్ బాకీ 10.12.2024 నాటికి రూ.49,68,159/-.

ఇ-వేలం తేది మరియు సమయం: 28.01.2025న ఉ॥11.00గం॥లు మరియు మ॥12.00గం॥లమధ్య
(5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపులతో)

ఇ-టెండర్లు సమర్పించుట కొరకు చివరి తేది & సమయం 27.01.2025న సా.4.00 గం.లు

ఆస్తి వివరణ: నాగార్జుననగర్ ఏధి నెం.1 తార్నాక, లాలాగూడ గ్రామం, సికింద్రాబాద్ వద్ద సర్వే నెం. 166 లో విస్తీర్ణం: 340 చ.గ.లు లేదా 285 చ.మీ.లు, ప్లాట్ నెం.8 పై మునిసిపల్ నెం. 12-13-588 కలిగిన ఆస్తి యావత్తూ. సరిహద్దులు: ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం క్రీస్ట్ హౌస్ నెం. 12-13-573, తూర్పు: ఇం.నెం. 12-13-588/బి/4, పడమర: ఇం.నెం. 12-13-587.

రిజర్వుధర	₹ 1,70,48,000/-	ఇఎండి (రిజర్వు ధర యొక్క 10%)	₹ 17,04,800/-	కనీస బిడ్ పెంపు మొత్తం	₹ 1,00,000/-

ఇ-వేలం ప్రక్రియ కొరకు దయచేసి సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ ప్రభాకరన్ - 7418281709.
ఆస్తి పరిశీలన కొరకు ఆసక్తిగల బిడ్డర్లు శాఖ హెడ్, రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, హైదరాబాద్ శాఖ వారిని ఆస్తి పనిరోజులలో ఉ॥10.00గం॥ల నుండి సా॥5.00గం॥ల మధ్య సంప్రదించగలరు. సంప్రదించవలసిన నెం.లు 040-23811146 & 8374351146.

తేది : 12-12-2024 సం/- అధీకృత అధికారి, రెప్కో హోం ఫైనాన్స్ లిమిటెడ్

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
సమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులలో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 30.12.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరి ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

క్ర. సం	శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	వెల్లించవలసిన మొత్తం
1.	జూబ్లీహిల్స్	103942511620	పింగళి శరణ్య	తండ్రి జైపాల్ రెడ్డి	ఇంటి నెం. 5-177/1, రోడ్డు నెం.1, వీధి నెం.17, కుత్బుల్లాపూర్, చంద్రానగర్, మేడ్చల్ మల్కాజిగిరి, తెలంగాణ - 500055	18-05-2024	320171.59
2.	జూబ్లీహిల్స్	103942512713	మద్దు దామోదరరావు	తండ్రి ఎం.రామారావు	ఇంటి నెం.6-307/ఇ, ప్లాట్ నెం.75, శ్రీ కృష్ణానగర్, కుత్బుల్లాపూర్, చింతల్ రంగారెడ్డి, ఆంధ్రప్రదేశ్ - 500055	19-08-2024	122137.40
3.	జూబ్లీహిల్స్	103942512716	చంద్రకాంత్ పాపూర్	తండ్రి పాపూర్ మారుతి	ప్లాట్ నెం.304, ఎస్ఎస్ ప్లాజా, జామియా మసీద్ దగ్గర, మియాపూర్, ఓల్డ్ హఫీజ్‌పేట, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ - 500049	19-08-2024	93570.40
4.	జూబ్లీహిల్స్	103942512717	పాలకొలను మాధవీలత	తండ్రి చిన్న సుబ్బారెడ్డి	పి.నెం.138/సి, ఎఫ్ నెం.101, ఎస్ఎస్ రెసిడెన్సీ, రాఘవేంద్రకాలనీ, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ - 500084	19-08-2024	180672.80

వేలం తేది : 30.12.2024న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్